# ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ!



**అం**దరూ నిద్రపోతున్నారు. సుమ లేచింది. చప్పుడు కాకుండా గదిలోనికి వెళ్ళింది. సూట్‌కేస్‌ని తీసుకుంది. పిల్లిలా నడుస్తూ యింటి తలుపు తీసి బయటకు అడుగుపెట్టింది. ఎదురుగా పెంపుడుకుక్క కనిపించింది. దానికి "ఉష్" అంటూ నోరు మూయించింది వెనుతిరిగి చూసింది. యింటివాళ్ళకు ఎటువంటి అనుమానం రాలేదు.

సుమ నడుస్తోంది

మధ్యలో వెనక్కి తిరిగి చూస్తూ గబగబా నడుస్తోంది

నిశ్శబ్ద వాతావరణంలో తను పోతున్న సంగతి ఒక్కసారి జ్ఞాపకానికొచ్చి సుమ ఒళ్ళు జలదరించింది అయినా ధైర్యాన్ని కూడగట్టుకొని అడుగులు వేస్తోంది

స్టేషను దగ్గరకు వచ్చింది

ఆరో నెంబరు ప్లాట్‌పారంపై కోరమండల్‌ఎక్స్‌ప్రెస్ సిద్ధంగా వుందని అనౌన్సుమెంటు వినిపించింది గబగబా బుకింగ్ కౌంటర్‌కు వెళ్ళి మద్రాసుకు ఒకటిక్కెట్టు తీసుకుంది

జోగారావు గుండాన

పరిగెత్తుతున్నట్టే పోయి జనరల్ కంపార్టుమెంట్లోకి అడుగెట్టింది బండి కదిలింది

"హమ్మయ్య" అని వూపిరి పీల్చుకుంది

★ ★ ★ ★ ★

వెండర్ల అరుపులతో నిద్రలేచిన సుమ అటూ యిటూ చూసింది సూట్‌కేసని ఎవరో ఎత్తుకుపోయారు

ఆమె మెదడు మొద్దుబారింది ఏం చెయ్యాలో తోచడంలేదు

అది మద్రాసు స్టేషను

బయటకు అడుగుపెట్టిన సుమ అక్కడి వాతావరణం చూసి అయోమయంలో పడింది ఏం తోచక తత్తరబిత్తరవుతోంది

ఒంటరిగా నిలబడ్డ అందమైన సుమ దగ్గరకు ఒక

వ్యక్తి వచ్చి అడిగాడు "ఎక్కడికెళ్ళాలమ్మా?"

అర నిముషంపాటు తడబడింది సుమ.

"టి. నగర్‌కా?"

అందమైన ఒంటరి అమ్మాయిలు చెప్పే అడ్రసు సాధారణంగా టి. నగర్. సినీ నటి కావాలన్న ఉద్దేశ్యంతో మద్రాసు వచ్చేవాళ్ళు ప్రతిరోజు కోకొల్లలు.

అవునన్నట్టు తలూపింది.

"ఎవరింటికి?"

"ప్రముఖ నటి వందనగారింటికి"

"ఓహో అలాగా, రండి నేను తీసుకెళ్తాను"

ఆమె జంకింది ఒక్క క్షణం. ఒక అపరిచిత వ్యక్తి రమ్మనగానే వెళ్ళిపోవడం...

"ఫర్వాలేదు రండి.... వందనగారిల్లు నాకు తెలుసు"

సుమ అతన్ని తేరిపార చూసింది. ఇతన్ని నమ్మి వెంటవెళ్ళాలా?

అసలీ నగరమే తనకి క్రొత్త... ఎవరో ఒకరి సహకారం తీసుకోవడం తప్పనిసరి.

అతడు సుమని 'టీ' స్టాల్ వద్దకు తీసుకెళ్ళాడు. 'టీ' యిచ్చాడు.

ఆమె తాగనంది. "మీరు నీరసంగా వున్నారు- ఫర్లేదు త్రాగండి" అన్నాడు

మొహమాటపడుతూనే త్రాగింది సుమ.

అతడు 'టీ'స్టాల్‌వాడితో మాట్లాడుతున్నాడు. వాడు సుమని చూసి నవ్వుతున్నాడు. ఆమెకు సిగ్గువేసింది. ఆ నవ్వు తనని అవమానపరుస్తున్నట్టు అనిపించింది.

ఇంతలో ఒక మీసాలవాడు సుమదగ్గరగావచ్చి నఖశిఖ పర్యంతం చూసి అతని దగ్గరగా వెళ్ళి ఏదో మాట్లాడి భుజం తట్టి వెళ్ళిపోయాడు. సుమకు భయమేసింది. వీడు తననేమైనా చేస్తాడా?

అతడు ఒక ఆటో బేరమాడాడు సుమ ఆటో ఎక్కింది. మద్రాసునగర రోడ్ల మీదుగా ఆటో దూసుకు పోతోంది.

వందనగా రీప్పుడు యింట్లో వుండరు... ఇంతకీ మీరు సినీ నటికావాలని వచ్చారా?"

సుమ నిశ్శబ్దంగా వూరుకుంది.

"నాకు తెలుసులెండి మీలాంటి అందమైన అమ్మాయిలు మద్రాసు ఎందుకొచ్చేది"

సుమకు ఏమీ తోచడంలేదు. తనుగాని ట్రాప్ చెయ్యబడ్డం లేదుగదా?

వీడు తనని...

ఆటో ఒక స్టూడియో ముందు ఆగింది.

మీటర్‌చూసి తనే డబ్బులు చెల్లించాడు.

"మీ రిక్కడే వుండండి..... నేను గేట్‌మెన్‌తో మాట్లాడివస్తాను" అన్నాడు అతడు.

ఆ తర్వాత గేట్‌మెన్‌తో ఏదో మాట్లాడివచ్చి "రండి" అంటూ స్టూడియోలోకి అడుగుపెట్టాడు.

తిన్నగా ఒక స్థలానికి తీసుకెళ్ళాడు. అక్కడ అట్టతో తయారుచేసిన బిల్డింగ్ వుంది, ఆ ప్రదేశం బాయ్, లైట్సుమేన్, టెక్నీషియన్లు, డైరెక్టర్లతో సందడిగా వుంది. మూలగా ప్రముఖ నటి వందన మ్యాగజైన్ చదువుతూ కన్పించింది.

అతడు సుమను అక్కడకు తీసుకెళ్ళాడు.

"నమస్తే"

తలెత్తి చూసింది ప్రముఖ నటి వందన.

"ఈమె మీకోసం వచ్చింది"

"నేనండి సుమని... మీతో గత మూడేళ్ళుగా ఉత్తరాలు..."

"ఓ నువ్వా?... ఏమిటి విశేషం... బాగున్నావా?" అంటూ ఆప్యాయంగా పలకరించి-

'కూర్చో' అంటూ కుర్చీ చూపించింది.

"నేనొస్తానండి" అంటూ ప్రముఖ నటి వందనకు నమస్కరించి వెళ్ళిపోయాడు అతడు.

ఇంతలో 'షాట్ రెడి' అంటూ వచ్చి చెప్పాడు అసిస్టెంట్ డైరెక్టర్.

"ఇక్కడే కూర్చో సుమా, వస్తాను నేను" అంటూ షాట్‌లోకి వెళ్ళింది నటి వందన.

సుమ అక్కడి భారీ సెట్టింగులను చూసి ఆనందంతో ఉక్కిరి బిక్కిరయ్యింది. తన అభిమాన నటి వందన నటన ప్రత్యక్షంగా అతి దగ్గర్నుండి చూసే అవకాశం లభించినందుకు ఉబ్బితబ్బిబ్బయింది. ఆమె కళ్ళ ముందు బంగారు భవిష్యత్తు మెదిలింది.

నవచిత్ర ప్రొడక్షన్స్ వారి కొత్త సినిమా ద్వారా నటిగా పరిచయమై... చక్కగా నటించి.... చిత్రం హిట్టయితే.... తను అగ్రశ్రేణి తారగా వెలిగి....



గొప్పపేరు ప్రఖ్యాతులు ఓహ్ బ్రహ్మాండమైన పగటికలల మధ్య ఊగిసలాడుతోంది సుమ

లంచ్ బ్రేక్

నటివందన వచ్చి కుర్చీలో కూర్చొని అడిగింది- చెప్పమ్మా ఏమిటి విశేషాలు

నవచిత్ర ప్రొడక్షన్స్ వారు క్రొత్త నటీనటులు కావాలని ప్రకటించారు – గ్లామర్ విషయానికొస్తే మీరు నన్ను ప్రస్తుతం చూస్తునేవున్నారు టేలెంట్ అంటే నాకు స్కూలు నాటకాల్లో అనుభవముంది ఉత్తమనటిగా బహుమతులు కూడా లబించాయి అంది సుమ

అంటే నువ్వు సినీ నటికావాలని వచ్చావన్నమాట అడిగింది నటి వందన అంతా విని

అవునండీ ఈ విషయంలో మీ సహకారం తప్పకుండా లబిస్తుందని చిరునవ్వు నవ్వింది నటి వందన

అది సరేలే నువ్వు టెన్త్ క్లాస్ ఫైనల్ పరీక్ష యిచ్చినట్లు గతంలో ఉత్తరం రాసినట్లు గుర్తు ఏమయింది

ఇంకా రిజల్ట్సు రాలేదండి

మీ తల్లి దండ్రులెలావున్నారు?

బావున్నారండి అంటూ, ఏమిటీ అసందర్భ ప్రసంగం అనుకుంది సుమ

లంచ్ బ్రేక్ తర్వాత మరో అరగంట షూటింగుంది- అది పూర్తి చేసుకొని మనం బయల్దేరుదాం అన్నట్లు నువ్వేమైనా తిన్నావా?

## ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ

తిన్నానన్నట్లు తలూపింది సుమ

నీ వాలకం చూస్తుంటే, నువ్వు ఏమీతిననట్లు కన్పిస్తున్నావ్ అంటూ 'బాయ్ అని కేకవేసి ఈమె కోసం ఏధైనా టిపిన్ తీసుకురా అంది

బాయ్ టిఫిన్ తెచ్చాడు నటి వందన బలవంతం మీద సిగ్గు పడుతూనే టిపిన్ చేసింది సుమ షూటింగ్ మొదలయింది అరగంట తర్వాత పద సుమా అంది నటి వందన

* * * * * *

చిన్నసైజు బంగళా ముందు కారు ఆగడం చూసి ఒక్కసారి ఆశ్చర్య పోయింది సుమ

తన అబిమాన నటి చలన చిత్ర పరిశ్రమకి 'అగ్రనటి యింత చిన్న సాదా బంగళాలో నివసిస్తుందా? అనుకుంది

కారు రాకను గమనించిన ఒక మద్య వయస్కురాలు బంగళా నుండి పరుగెత్తుకొనివచ్చి నమస్కారం అమ్మగారు అంది

నటి వందన కారులో నుండి దిగింది

ఇంతలో మరికొంతమంది ఆడవాళ్ళు వచ్చి నమస్కరించారు వారికి చిరునవ్వుతో ప్రతి నమస్కరిస్తూ బంగళాలోకి ప్రవేశించింది అక్కడ చాలా మంది ఆడవాళ్ళున్నారు కొందరు ఇరవై పాతికేళ్ళ వయసు వారు మరి కొందరు నలభై పైపడిన వారు ఇంకొందరు అరవైలో పడిన వారు యిలా

ఎలావుంది అలివేణికి అడిగింది నటి వందన

ప్రస్తుతానికి బాగానే వుందమ్మగారు

జ్వరం పూర్తిగా తగ్గిందా ఏదీ అంటూ ప్రశ్నించింది • మద్యవయస్కురాలు నటి వందనను అలివేణి దగ్గరకు తీసుకెళ్ళింది ఆమె మెషనుపైఏదో కుడుతోంది

ఇప్పుడే జబ్బుపడి లేచావు కొంచెం విశ్రాంతి తీసుకుంటే మంచిది లే లే వెళ్ళి కాస్త చేరగిలబడు ఆయాసం వస్తుంది అంది నటి వందన అలివేణి లేచి నటివందనకు నమస్కరిస్తూ వెళ్ళిపోయింది

ఏమైనా డబ్బు కావాల్సి వుంటుందా? అడిగింది, నటి వందన

ప్రస్తుతానికి అక్కర్లేదమ్మా

అవసరమయినపుడు ఆలస్యం చేయక వెంటనే కబురు పంపు ఇక నే వస్తాను అంటూ బయల్దేరింది నటి వందన

అక్కడున్న ఆడవాళ్ళందరూ ఆమెకు వీడ్కోలు చెప్పారు

సుమకిదంతా అయోమయంగా వుంది ఏమీ అర్ధం కావడం లేదు

కారులో అడిగింది సుమ నటి వందనని వీరు

సినిమా తార కావాలని యిల్లూ వాకిళ్ళు, బర్త


Shaping innovative ideas into plastic products for better living

Sintex




• TANKS • DOORS
• WINDOWS • SECTIONS

AUTHORISED DEALERS

**HYDERABAD Supra Marketing Agencies,** 24-26 Suryodaya Complex (Opp Chitrani Cinema) 2-2 120/131 M G Road Secunderabad 500 003 Ph 73269, 832401 **Gayatri Aluminium Pvt. Ltd**, 1 7 389/1 Bakaram Road (Near Raja Deluxe), Musheerabad Hyderabad 500 048 Ph 832550 **Samrat Interiors,** 401, Taramandal, Opp A G's Office, Saifabad Hyderabad 500 004 Ph 241785 **MAHABUBNAGAR Gayatri Marketing Services,** 1-4-22/6-A Rajender Nagar, New Town, Mahabubnagar-509 001 **ADILABAD: Triveni Traders,** 3 4 250/17 SBH Road Adilabad 504 001 **KURNOOL: Ganesh Sanitary,** 40/30-B Park Road Kurnool 518 001 Ph 21695 **KARIMNAGAR: Ragi Lingamurthy & Co**, Prakasam Gunj Karimnagar 505 001 Ph 2375 2456 **WARANGAL. Meenakshi Traders,** Opp Akarapu Petrol Pump, Durgesh Temple Street Warangal 506 002 Ph 3576 **NIZAMABAD Sowmya Traders,** Devi Road Nizamabad 503 001 Ph 23466

**VIJAYAWADA Sree Panduranga Engineering Corporation,** 26 3 29 Gandhinagar Vijayawada 520 003 Ph 73785 **GUNTUR Premier Marketing Agencies,** 6-24-29 Kontepadu Road Guntur 522 007 Ph 34685 **KHAMMAM Zia & Co**, Near Telephone exchange Gandhi Chowk, Khammam 507 003 Ph 8343 **KAKINADA. Servotech Enterprises,** 65 6 25 Mehar Nagar Kakinada 533 003 **WEST GODAVARI · Gayatri Gas Co**, Narasapuram 534 275 Ph 189

**TIRUPATI K R C Marketing,** 154 Netaji Road Tirupati 517 501 **ANANTHAPUR Chakravarthy Engineering Corporation,** 8/139 A Court Road, Ananthapur 515 001 Ph 20546 **CUDDAPAH Sri Ganesh Timber & Tiles Co**, 21/224 Veeraswamy Mandi Street Guddapah 516 001 Ph 3524 **NELLORE. Gummidela Agencies,** 9/743, Trunk Road Santhapet Nellore 524 001 Ph 3320

**VISAKHAPATNAM M M Enterprises,** 29 2 2 Near Veterinary Hospital Jail Road Visakhapatnam 530 002 Ph 64123 63261

The 24th Century Inc

సంసారం, తల్లిదండ్రుల్ని విడిచి పిచ్చి వ్యామోహంతో, తమ అందం మీద గొప్ప నమ్మకంతో మద్రాసు వచ్చి,వేషాలిప్పిస్తామని మోసం చేసే నాయాళ్ళ చేతుల్లో రకరకాలుగా వంచింపబడిన ఆడవాళ్ళు కొందరు ఎక్స్ట్రాలుగా జీవించడానికి ప్రయత్నించారు అయినా అక్కడ కూడా ఎన్నో విధాలా మోసపోయారు లెక్కలేనంత మంది ఫుట్‌పాత్‌ల మీద అడుక్కుంటున్నారు మరి కొంతమంది వేశ్యాగృహాల పాలయ్యారు వీరిని సక్రమ దారిలో పెట్టి .క్రొత్త ఆశను మొలకెత్తించడం సాధ్యంకాని పని అయితే అందులో చిన్న బాగంగా నేను చేస్తున్న కృషి నీవు ఇందాక చూసిన ఆడవాళ్ళంతా ఈ సినిమా వ్యామోహంలో వంచితులే

అంతా విన్న సుమ గతుక్కుమంది కలలన్ని ఒక్కసారి పటాపంచలయ్యాయి ఏమీ తోచడం లేదు ఆమెకు


కారు ఒక చక్కటి రెండంతస్థుల బంగళాలోకి ప్రవేశించింది నటి వందన దిగి దగ్గరకు వచ్చిన పనిమనిషికి చెప్పింది ఈమెకు ఒక రూము ఏర్పాటు చెయ్యి అని ఆపై సుమతో నువ్వు స్నానపానాదులు చేసి రెస్టు తీసుకో, నేను వస్తాను అంటూ రెండో అంతస్థులోని తన గది వైపు వెళ్ళింది

ప్రయాణపు బడలిక తీర్చుకోవడానికి కళ్ళు మూసిన సుమకు, తెలివొచ్చే సరికి రాత్రి ఎనిమిదయింది బోజనానికి రమ్మని కబురొచ్చింది క్రింద డైనింగ్ హాల్లో నటి వందన సుమ కోసం ఎదురు చూస్తోంది సుమని ప్రక్కన కూర్చొబెట్టుకొని కొసరికొసరి వడ్డించింది- నటి వందన భోజనమైన తర్వాత తన గదిలోకి వెళ్ళింది సుమ

కొంత సేపటికి వందన వచ్చింది చేతిలో ఒక డైరీతో సుమ ప్రక్కనే మంచంపై కూర్చుంటూ సుమా, సినీనటి కావాలన్న ఉద్దేశ్యంతో యిక్కడి కొచ్చావు యీ సినీజనారణ్యం ఎలాంటిదో నీకు ఒక ఉదాహరణతో సహా చూపించాను ఇకయిది నాడైరీ ఒక్క మాటలో చెప్పాలంటే ఇది నా జీవితం నేనో గొప్ప నటిని ఎంతో సుఖంగా వున్నానని నువ్వు అనుకున్నావన్న సంగతి నాకు తెలుసు నువ్వే కాదు నా ప్రతి అబిమాని నన్ను యిలానే వూహిస్తారు- వూహిస్తున్నారు నేను నటిని కావచ్చు ముందుగా మనిషిని ఈ సినీజగత్తులోకి అడుగుపెట్టి నేనేం కోల్పోయానో, హంస పాన్పు అనుకొని బావిస్తున్న నా జీవితం ఎలాంటిదో నీకు తెలియాలి అందుకే నీకీడైరీ యిస్తున్నాను చదువు అంటూ డైరీ మంచంపైపడేసి వెళ్ళిపోయింది

సుమ ఆత్రంగా ఆ డైరీ విప్పి చదవ సాగింది

జూన్ ఄదహారు సినిమాల్లో నటిస్తాననగానే ఎగిరిపడి నానా రబస చేసిన నాన్న, నాకు కాస్త పేరు ప్రతిష్టలు రాగానే వెదుక్కుంటూ వచ్చాడు కసిదీరా తిట్టి గెంటివేద్దా మనుకున్నాను అయినా ఆ పని చేయలేక పోయాను అది నా అసమర్థతో లేక




తండ్రి మీద ప్రేమో చెప్పలేను

జూన్ ఇరవైతొమ్మిది చెల్లిని పట్టుకొని నాన్న నా దగ్గరకు వచ్చేసాడు చిన్నప్పుడే చనిపోయిన అమ్మను జ్ఞాపకానికి తెచ్చుకొన్ని, ముఖ్యంగా రక్తం పంచుకు పుట్టిన చెల్లెలితో కలసి వుండే అవకాశం లభించినందుకు ఒక విధంగా సంతోషించాను

జూలై పధ్నాలుగు నా వ్యవహారాలన్ని నాన్నే చూసుకోవడం మొదలు పెట్టారు జలాయిగా తిరిగే నాన్న, ప్రస్తుతం నా డబ్బుమిద అజమాయిషీ చలాయిస్తున్నారు

అగస్టు ఒకటి చెల్లెలి పెళ్లి ప్రస్తావన తెచ్చాడు నాన్న నేను అబ్యంతరం చెప్పలేదు నా చెల్లెలు బ్రతుకు బాగుండటం కన్నా నాకు కావాల్సిందేముంది?

అగస్టు ముప్పయి ఒకటి ఇంగ్లీషు మందుల మధ్య నాన్న మునిగి తేలుతున్నాడు, డబ్బు నీళ్ళలా ఖర్చు చేస్తున్నాడు ఇప్పుడు నేనేం చెయ్యాలి?

సెప్టెంబరు పదిహేను త్రాగుడుకు అలవాటు పడ్డ నాన్న బారినుండి తప్పించుకోవడానికి సెక్రటరీని పెట్టుకున్నాను వ్యవహారాలన్నీ అతన్నే చూడమన్నాను

అక్టోబరు రెండు చెల్లెలికి సంబంధాలు చూస్తున్నాను వీలయినంత త్వరలో పెళ్ళి చేస్తే

అక్టోబరు పద్దెనిమిది చెల్లెలు లతకు సంబంధం చూసాను అబ్బాయి డాక్టర్ మంచి ప్రాక్టీస్

నవంబరు పద్నాలుగు బ్రహ్మండంగా జరిగింది చెల్లికి పెళ్ళి కాస్త రిలీఫ్ దొరికింది

డిశెంబరు అయిదు నాన్న డబ్బు కోసం ప్రాణాలు తీసేస్తున్నాడు గొప్ప అల్లరి పెడుతున్నాడు తలనెప్పిగా తయారయ్యాడు

డిశెంబరు ఇరవై ఏడు నాన్న యింత నీచానికి దిగజారుతాడని అనుకోలేదు కాల్‌షీట్లు యిప్పిస్తానని ప్రొడ్యూసర్ల దగ్గర డబ్బులు గుంజుతాడా?

జనవరి పదమూడు సునీల్‌ని చూస్తే మనసులో ఏదో అనిర్వచనీయమైన అనుభూతి ఫస్ట్‌సైట్ ఫస్ట్‌లవ్ అంటే యిదే నేమో.

జనవరి ఇరవై తొమ్మిది నా కోరిక విన్న సునీల్ ఆశ్చర్యపోయాడు నాకంత అదృష్టమా అన్నాడు అవును మరి అతనో వర్ధమాన హీరో నేనో అగ్రనటిని

ఫిబ్రవరి పదకొండు ఇతడు అసలు తండ్రియేనా? కన్న కూతురు బ్రతుకు పాడు చేసే హక్కు యితనికున్నట్టు సునీల్‌ని త్రాగిన అవస్థలో పదిమంది ముందు యిష్ట మొచ్చినట్టు తిట్టి, అవమాన పర్చడం

ఫిబ్రవరి ఇరవై రెండు సునీల్ మొహం మాడ్చుకున్నాడు మాట్లాడడం మానేశాడు యీ బంధం తెగిపోయిందా?

ఫిబ్రవరి ఇరవై నాలుగు నా సొమ్ము తినేవాళ్ళే నన్ను ద్రోహం చేస్తున్నారు నాన్నకి అడిగినంత డబ్బిస్తే నా జోలికి రావడం మానుకుంటాడేమో?

ఫిబ్రవరి ఇరవై ఎనిమిది భగవాన్ కన్నతండ్రి నోట ఈ మాట మల్టీస్టార్ ఫిలిం కావచ్చు

మరింత పేరు రావచ్చు అలాగని టైటిల్ రోల్ కోసం ప్రొడ్యూసర్ ప్రక్కన పడుకోవాలట

మార్చి మూడు క్రొత్త ప్రొడ్యూసర్లు వచ్చి అర్ధ నగ్నంగా నటిస్తే కోరినంత పారితోషికం యిస్తామన్నారు నా వల్ల కాదన్నాను నాన్న యిష్టమొచ్చినట్లు తిడుతూ గుండెలో గునపాలు దించాడు

మార్చి తొమ్మిది నాకు ఒక తోడు కావాలి నేనీ జీవితంలో అలసిపోయాను అన్ని సమయాల్లో చక్కటి సలహాలిచ్చే నా సెక్రెటరీ సుధాకర్‌నే పెళ్ళి చేసుకుంటే

మార్చి ఇరవై ఒకటి నాన్నకు నేను సుదాకర్‌ని చేసుకోబోతున్న విషయం ఎలా తెల్సింది? అయినా యితడు తండ్రి కాదు నరరూప రాక్షసుడు లేకపోతే మరేమిటి? నేను చెడుతిరుగుళ్ళు తిరుగుతున్నానని అందరితో చెబుతాడా?

ఏప్రిల్ పదహారు మైగాడ్ ఏమిటీ శిక్ష? ఇతడు తండ్రి రూపంలో దాపురించిన కసాయవాడు లేకపోతే నా గుండెను ఈ విదంగా చిత్రవద చేస్తాడా? నాకూ సుదాకర్‌కి తొడ సంబందం వుందని కట్టుకథ చెప్పి ఆబూతు పత్రిక దగ్గర మందు పార్టీకి డబ్బులు వసూలు చేస్తాడా?

ఏప్రిల్ ఇరవైతొమ్మిది నా పరువు గంగలో కలసిపోతోంది నాన్నను నిలదీసి అడిగాను అసలు ఏమిటీ నీ ఉద్దేశ్యమని నువ్వు పెళ్ళి చేసుకుంటే నీ

## ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ

అందం తగ్గిపోతుంది రూపంలో మార్పులొస్తాయి నీకు రాబడి తగ్గిపోతే నేనెలా బ్రతకాలంటాడు ఏం లాజిక్ పేరాన్న ఛుక్కలంటారు వీరేనా?

మే ఇరవై జీవితం నిస్సారంగా నిస్తేజంగా సాగిపోతోంది అసలెందుకీ బ్రతుకు? మాతృత్వపు అనుభూతుల్ని పొందలేని జన్మ ఒక జన్మేనా? ఎవరి కోసం బ్రతకాలి? అసలేమిటీ ఈ బ్రతుక్కి అర్థం?

జూన్ ఒకటి ఏ పని చేయడానికి బుద్ధి పుట్టడం లేదు ఇక్కడ్నుండి పారిపోవాలనిపిస్తోంది ఆచూకీ తెలియనంత దూరంగా

డైరీ చదువుతున్న సుమ నిద్రలోకి జారిపోయింది

★ ★ ★ ★

తెల్లవారింది నిద్ర లేచిన సుమ స్నానపానాదులు ముగించి తిరిగి గదిలోనికి వచ్చేసరికి ఎదురుగా కన్పించిన తల్లిదండ్రుల్ని చూసి అవాక్కయింది ఆశ్చర్యపోయింది "నేనే పిలిపించాను సుమా. ఈ డైరీ చదివిన తర్వాత కూడా నువ్వు యింకా ఈ ముళ్ళ జీవితానికి యిష్టపడతావని నేను అనుకోవడం లేదు నా మాట విని తల్లితండ్రులతో తిరిగి వెళ్ళిపో బుద్ధిగా చదువుకో పెళ్ళి చేసుకుని హాయిగా సంసార జీవితం గడుపు ఈ ముళ్ళ దారిలో అరిటాకు వంటి నీ జీవితం చిన్నాభిన్నమౌతుంది గాని చిరునవ్వులు చిందించలేదు అనుభవాల పాఠాల ద్వారా చెబుతున్న ఈ మాటల్ని విను చెల్లీ ఇవి నగ్న సత్యాలు పచ్చి వాస్తవాలు ఈ బ్రతుకు నీకొద్దు' అంటూ గురవయ్యా టిక్కెట్లేవి అడిగింది నటి వందన

టిక్కెట్లిచ్చాడు గురవయ్య ఆపై 'అమ్మా' అంటూ నసిగాడు

"ఓహో నీకు ఈ నెల జీతం యింకా యివ్వలేదు కదూ సెక్రటరీకి నేను చెప్పినట్లు చెప్పి డబ్బులు తీసుకో" అంది నటి వందన

గురవయ్యనే చూస్తోంది సుమ

"నిన్ను మద్రాసు స్టేషను నుండి నా దగ్గరకు తీసుకొచ్చిన వ్యక్తి యితను నీలాంటి వాళ్ళు ఈ సినీ జనారణ్యంలో క్రూరమృగాల బారి పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే, ఓ యిద్దర్ని నెలసరి జీతాల మీద అక్కడ నియమించాను ఎవరైనా ఒంటరి అమ్మాయిలు మద్రాసు స్టేషన్లో దిగితే వీరు సరాసరి నా దగ్గరికే తీసుకొస్తారు ఇక నువ్వు బయల్దేరు అవతల ట్రైన్‌కి టైమవుతోంది మీ తల్లితండ్రులు తప్పకుండా వస్తారనే నమ్మకంతో టిక్కెట్లు కూడా తీయించాను వీరిని భద్రంగా ట్రైన్ ఎక్కించు గురవయ్య" చెప్పింది నటి వందన

"నన్ను క్షమించు అక్కా" అంది సుమ

నటి వందన సుమ నుదుటిపై ముద్దు పెట్టుకొని వీడ్కోలు పలికింది కారు బయల్దేరింది ○